
ఆమదాలవలస: తొగరాంలో ఓటు వేస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం


ఎల్.ఎన్.పేట: కోవిలాంలో ఓటేసేందుకు బారులు తీరిన ఓటర్లు


హిరమండలం: కొరాడ పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరిన ఓటర్లు


బూర్జ: నీలాదేవిపురంలో క్యూలో ఉన్న మహిళా ఓటర్లు


పాతపట్నం: అచ్చుతాపురం-37 పోలింగ్ కేంద్రంలో ఓటు వేసిన పాతపట్నం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్డి శాంతి

ఓటెత్తారు..

• బారులు తీరిన ఓటర్లు • పలుచోట్ల స్వల్ప ఘర్షణలు


కొత్తూరు: కొత్తూరు పోలింగ్ కేంద్రంలో పీఓతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి


పొందూరు: రాపాకలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం


పొందూరు: తోలాపి పోలింగ్ బూత్‌లో ఓటు వేసిన కాళింగ కార్పొరేషన్ చైర్మన్ దుంపల లక్ష్మణరావు


ఆమదాలవలస: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలీస్ సిబ్బందికి సూచనలిస్తున్న డీఐజీ విశాల్ గున్నీ


హిరమండలం: పాతహిరమండలం పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ సుధాకర్


పాతపట్నం: సీది పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

ఆమదాలవలస:

ఆమదాలవలస నియోజకవర్గంలో సోమవారం జరిగిన ఎన్నికల్లో చెదురుమదురు సంఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఆమదాలవలస మండలం తొగరాంలో స్పీకర్ తమ్మినేని సీతారాం, ఆయన సతీమణి వాణీసీతారాం ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆమదాలవలస పట్టణంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 7 గంట నుంచి ఓటర్లు బారులు తీరారు. మున్సిపాలిటీ పరిధి 23వ వార్డు లక్ష్మిడిపేట పోలింగ్ కేంద్రంలో, 15వ వార్డు పూజారిపేట పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలు మొరాయించాయి. ఆయా కేంద్రాల్లో సుమారు 20 నిమిషాల పాటు పోలింగ్ నిలిచిపోయింది. అధికారులు వేరే ఈవీఎంలు ఏర్పాటు చేయడంతో మళ్లీ పోలింగ్ ప్రారంభించారు. మున్సిపాలిటీ పరిధి కుద్దిరాంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు, టీడీపీ కార్యకర్తకు మధ్య ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణలో ఇరువర్గాల వారికి గాయాలయ్యాయి. వారిని ఆస్పత్రికి తరలించారు. ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, కృష్ణాపురం పోలింగ్ కేంద్రాలను డీఐజీ విశాల్‌గున్ని పరిశీలించారు. పోలింగ్ జరిగే విధానాన్ని పోలీసులను అడిగి తెలుసుకున్నారు.

ఆమదాలవలస రూరల్: మండలంలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతంగా ముగిసింది. ఉదయం నుంచే ఓటర్లు బారులు తీరడంతో ఎండలోనే ఓటర్లు ఉండాల్సిన పరిస్థితి వచ్చింది. మండలంలో దన్నానపేట, చిట్టివలస, నెల్లిపర్తి గ్రామాల్లో టీడీపీ, వైఎస్సార్‌సీపీల మధ్య స్వల్ప వివాదాలు చోటు చేసుకోవడంతో వెంటనే పోలీసులు రంగ ప్రవేశం చేయడంతో వివాదాలు సద్దుమనిగాయి. మండలంలో బొబ్బిలిపేట, కణుగులవలస, గాజులకొల్లివలస, బెలమాం, కొర్లకోట, తోటాడ, అక్కివరం తదితర పోలింగ్ కేంద్రాలు సాయంత్రం 6 గంటల సమయం దాటినా ఓటర్లు క్యూ లైన్‌ల వద్ద ఉండటం వలన రాత్రి 7 గంటల వరకు పోలింగ్ జరిగింది.

బూర్జ: మండలంలో పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని తహసీల్దార్ ఎస్.వి.అంబేడ్కర్, ఎస్సై జి.వి ప్రసాద్ తెలియజేశారు. సోమవారం సార్వత్రిక ఎన్నికలలో భాగంగా ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల ఎన్నికల్లో భాగంగా నిర్వహింహించిన పోలింగ్ చిన్న, చిన్న ఘర్షణలు తప్ప ఎటువంటి గొడవలు, తగాదాలు లేవన్నారు. పోలీసు, రెవెన్యూ సహకారంతో పోలింగ్ సజావుగా నిర్వహించామన్నారు.

పొందూరు: మండలంలోని గోకర్నపల్లి, తాడివలస, బురిడికంచరాం గ్రామాల్లో ఈవీఎంలు మొరాయించడంతో ఆలస్యంగా ఓటింగ్ ప్రారంభమైంది. ఆమదాలవలస నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, స్పీకర్ తమ్మినేని సీతారాం, టీడీపీ అభ్యర్థి కూన రవికుమార్, సువ్వారి గాంధీ మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. టీడీపీ అభ్యర్థి కూన రవికుమార్ తన స్వగ్రామం పెనుబర్తిలో, స్వతంత్ర అభ్యర్థి సువ్వారి గాంధీ తన స్వగ్రామం వీఆర్ గూడెంలో, కాళింగ కార్పొరేషన్ చైర్మన్ దుంపల లక్ష్మణరావు తన స్వగ్రామం తోలాపిలో ఓటు హక్కును వినియోగించుకున్నారు.

పాతపట్నం: పాతపట్నం నియోజకవర్గంలో 322 పోలింగ్ కేంద్రాల్లో జరిగిన పోలింగ్‌లో రాత్రి 7 గంటల వరకు 68 శాతం ఓట్లు నమోదయ్యాయి. నివగాం, తామరతోపాటు పలు చోట్ల ఓటర్లు క్యూలో ఉన్నారని ఆర్వో మండల అప్పారావు సోమవారం తెలిపారు. పాతపట్నం నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2,25,313 మందికి 1,51,645 మంది ఇప్పటివరకు ఓట్లు వినియోగించుకున్నారని ఆర్వో తెలిపారు. పాతపట్నం మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను ఎమ్మెల్యే రెడ్డి శాంతి సోమవారం పరిశీలించారు. పాతపట్నం మెజర్ పంచాయతీ ద్వారివీదిలో ఉన్న ఉన్నత పాఠశాల, ఆల్‌ఆంధ్రా రోడ్డులో ఉన్న ఆదర్శ పాఠశాల, అదనపు గదుల్లో నిర్వహించిన పోలింగ్ కేంద్రాలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు కొరసవాడ, సీది, తామర, తీమర, పాశీగంగుపేటతో పాటు పలు కేంద్రాలను పరిశీలించారు.

ఎల్.ఎన్.పేట: మండలంలోని రొటరీనటర్ ప్రాథమిక పాఠశాల, లక్ష్మీనర్సుపేట జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో సెంట్రల్ యూనిట్ మొరాయించటంతో సుమారు గంట పాటు పోలింగ్ ప్రక్రియ నిలిచిపోయింది. సంబంధిత సాంకేతిక సిబ్బంది వచ్చి సరిచేయటంతో పోలింగ్ కొనసాగింది. బొత్తాడసింగిలో పోలింగ్ కేంద్రం లోపల టీడీపీ, వైఎస్సార్‌సీపీ ఏజెంట్ల మధ్య వాదన చోటుచేసుకోవటంతోపాటు తోపులాట జరగడంతో కొంత గందరగోళం ఏర్పడింది. మండలంలోని 39 పోలింగ్ కేంద్రాల్లోనై ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. సాయంత్రం గాలితోపాటు ఓ మోస్తారు వర్షం కురిసింది. సుమారు 30 నిమిషాల పాటు ఓటర్లకు ఇబ్బంది కలిగింది.

హిరమండలం: మండల పరిధిలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. పలు కేంద్రాల్లో ఓటర్లు బారులు తీరడంతో రాత్రి 7 గంటల వరకు కొనసాగించారు. పోలింగ్ కేంద్రాలను స్థానిక తహసీల్దార్ బి.సుధాకర్.ఎస్సై జి.నారాయణస్వామి పరిశీలించారు.

మెళియాపుట్టి: మండలంలోని బందపల్లి ఆశ్రమ పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని గ్రామస్తులు, అధికారులు కలిసి సుందరంగా తీర్చిదిద్దారు. రంగు, రంగుల బెలూన్లతో పోలింగ్ కేంద్రం గేటును అలంకరించి, గిరిజన సంప్రదా నృత్యాలతో విద్యార్థినులు ఎన్నికల సిబ్బందికి ఆహ్వానం పలికారు.

కొత్తూరు: మండలంలోని కొత్తూరు, కుంటిభద్ర, పారాపురం, గూనభద్ర అపోజిట్ కాలనీ, మెట్టూరుతోపాటు పలు గ్రామాల్లోని పోలింగ్ బూత్‌లను పాతపట్నం వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్డి శాంతి పరిశీలించారు. పార్టీ నాయకులు ఉన్నారు.


పాతపట్నం: సీది పోలింగ్ కేంద్రానికి వీల్‌చైర్‌లో వృద్ధురాలిని తీసుకువస్తున్న కుటుంబ సభ్యులు


పాతపట్నం: ఆల్‌ఆంధ్ర రోడ్డు పక్కన ఉన్న ప్రభుత్వ పాఠశాల కేంద్రంలో క్యూలో ఉన్న ఓటర్లు


పాతపట్నం: సాయంత్రం 6 గంటల తర్వాత తామర పోలింగ్ కేంద్రంలో క్యూలో ఉన్న ఓటర్లు


మెళియాపుట్టి: బందపల్లి పోలింగ్ స్టేషన్ వద్ద సంప్రదాయ నృత్యం చేస్తున్న విద్యార్థినులు


బూర్జ: కె.కె.రాజపురంలో వీల్‌చైర్‌లో దివ్యాంగుడుని తీసుకుళ్తున్న దృశ్యం


కొత్తూరు: గూనభద్ర అపోజిట్ ఆర్ఆర్ కాలనీలో వృద్ధుడిని వీల్‌చైర్‌పై తీసుకువెళ్తున్న కుటుంబ సభ్యులు


ఎల్.ఎన్.పేట: తాయిమాంబాపురంలో వర్షంలో ఓటేసేందుకు వెళ్తున్న వృద్ధురాలు


కొత్తూరు: పోలింగ్ కేంద్రం వద్ద వైద్య శిబిరం ఏర్పాటు


పొందూరు: గోకర్ణపల్లి పోలింగ్ బూత్‌లో జేసీ నవీన్‌తో మాట్లాడుతున్న తమ్మినేని వాణీసీతారాం


ఆమదాలవలస: ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఓటు వేసేందుకు వచ్చిన వృద్ధులు


ఆమదాలవలస రూరల్: చిట్టివలస పోలింగ్ కేంద్రం వద్ద వివాదం చోటు చేసుకోవడంతో చెదరగొడుతున్న పోలీసులు


ఆమదాలవలస రూరల్: గాజులకొల్లివలస పోలింగ్ కేంద్రం వద్ద ఎండలో ఓటు కోసం నిరీక్షిస్తున్న ఓటర్లు


కొత్తూరు: ఓటు వేసిన కొత్తూరు యువకులు


హిరమండలం: వీల్ చైర్‌పై వృద్ధురాలిని ఓటు వేసేందుకు తీసుకువెళ్తున్న సిబ్బంది


పొందూరు: దళ్లవలస పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరిన ఓటర్లు


పాతపట్నం: తామర పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే రెడ్డి శాంతి


కొత్తూరు: గుర్తింపు కార్డులు చూపిస్తున్న ఓటర్లు


ఆమదాలవలస రూరల్: వంజంగి లో ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్న ఓటర్లు


ఎల్.ఎన్.పేట: లక్ష్మీనర్సుపేటలో ఓటేసేందుకు వృద్ధురాలిని తీసుకువెళ్తున్న లైన్స్‌క్లబ్ వైస్ ప్రెసిడెంట్ మిశ్రో


ఆమదాలవలస రూరల్: ఆర్ఆర్ కాలనీలో వేచి ఉన్న ఓటర్లు


పొందూరు: గోకర్ణపల్లి గ్రామంలో పోలీసు బందోబస్తు


ఆమదాలవలస: ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఓటు వేసేందుకు వచ్చిన వృద్ధులను పోలింగ్ కేంద్రానికి తీసుకు వెళ్తును సిబ్బంది


ఆమదాలవలస రూరల్: బొబ్బిలిపేట పోలింగ్ కేంద్రం వద్ద రాత్రి 7 గంటల సమయంలో జరుగుతున్న పోలింగ్


కొత్తూరు: మెట్టూరు పోలింగ్ కేంద్రం వద్ద బారులుతీరిన ఓటర్లు